నేటి నుంచి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ఉప్పల్, జూన్ 19: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం నుంచి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.సౌందర్యలత తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని 1 నుంచి 19 ఏండ్ల వయసు వరకు వారికి మాత్రలు పంపిణీ చేస్తామనారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలు పంపిణీ ఉంటుందని, 265 విద్యాకేంద్రాల లోని సుమారు 94 వేల మందికి మాత్రలు అందజేస్తామని పేర్కొన్నారు.

ఎంఈడీ పరీక్షా తేదీల్లో మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24, 26 తేదీల్లో జరుగనున్న ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల 1, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.వివరాలకు www. osma nia. ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, వచ్చే నెల 1లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓయూ వెబ్‌సైట్ www. osma nia.ac.inలోచూసుకోవచ్చనిపేర్కొన్నారు.

21న యోగా డే

రామంతాపూర్,జూన్19:ప్రపంచ యోగా దినో త్సవం సందర్భంగా ఈనెల 21 రామంతాపూర్ నెహ్రూనగర్ లో యోగా డేను నిర్వహిస్తామని యోగాచార్య బొడ్డు రవీందర్ తెలిపారు.బుధవారం నెహ్రూనగర్ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి హాజరవు తారన్నారు. యోగాభిమా నులు హాజరుకా వాలన్నారు.

ఉప్పల్ జోన్ ఏబీవీపీ కన్వీనర్‌గా బుర్ర అఖిల్

అఖిల్ (ఫైల్)

రామంతాపూర్, జూన్ 19: ఏబీవీపీ ఉప్పల్ జోన్ కన్వీనర్‌గా రామంతాపూర్‌కు చెందిన బుర్ర అఖిల్‌ను నియమించారు. ఈమేరకు బుధవారం ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి నియామకపు పత్రం అతనికి అందజేశారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ ఉప్పల్ జోన్ పరిధిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

డబిల్‌పూర్‌లో బందోబస్తు

మేడ్చల్ రూరల్, జూన్ 19: మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో రెండో రోజు పోలీసులు బందోబస్తు కొనసాగింది. గ్రామంలో మంగళవారం గుర్తు తెలియని దుండగుల శ్రీ సీతారామ, లక్ష్మణ స్వామి వారి విగ్రహాల ధ్వంసం చేయగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసిన విషయం విదితమే. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు బుధవారం కూడా కొనసాగింది. విగ్రహాలు ధ్వంసం చేసిన దుండగుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ సత్యనారాయణ తెలిపారు.

29,30 తేదీల్లో కట్టమైసమ్మ పండుగ

మేడ్చల్, జూన్ 19: ఈ నెల 29, 30 తేదీల్లో కట్ట మైసమ్మ పండుగ నిర్వహించనున్నట్లు మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి తెలిపారు. కట్టమైసమ్మ పండుగ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు దున్నపోతు ఊరేగింపు నిర్వహిస్తున్నామన్నారు. ఊరేగింపు బృందావన్ కాలనీ పోచమ్మ గుడి నుంచి ప్రారంభమై పురవీధుల మీదుగా సాగుతుందన్నారు. పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు కార్యక్రమానికి హాజరై, జయప్రదం చేయాలని ఆమె కోరారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూన్ 19: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ కౌకుర్, భరత్‌నగర్‌లలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు స్థానిక నాయకుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కౌకుర్ బస్ స్టాండు నుంచి భరత్‌నగర్ వరకు మెయిన్ రోడ్డును బీటీ రోడ్డు వేయిస్తామన్నారు. తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని, నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారును ఆదేశిస్తామన్నారు. రెండు దశాబ్దల కిందట నిర్మించిన రాజీవ్ గృహకల్ప భవనాలను నీటి సరఫరా కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలలో అధికారులతో సర్వే చేయించి అవసరమైన కాలనీలు, బస్తీలలో అభివృద్ధిపనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తరుపతిరావు, సత్యనారాయణ, సందీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

నేరేడ్‌మెట్: నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవిధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ ఆధ్వర్యంలో జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేక్‌ను కట్ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయాదవ్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

మేడ్చల్ కలెక్టరేట్,జూన్ 19 : అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతమైన పూర్వప్రాథమిక విద్యాకేంద్రాలుగా మార్చాలని మేడ్చల్-మాల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగ్‌వాగడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య(3-6 ఏండ్ల పిల్లలకు) శిక్షణ తరగతులను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక సంరక్షణ, విద్యకు సంబంధించిన నూతన జాతీయ పార్యప్రణాళిక ఆదేశాలకు అనుగుణంగా పార్యప్రణాళికలో మార్పులు చేశామన్నారు. అంగన్‌వాడీ టీచర్లు నైపుణ్యం సాధించి పిల్లలకు కచ్చితంగా విద్య అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 742 మంది అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారని ఈనెల 19 నుంచి 29వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కమలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జూన్ 19: చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్త కోలనరేష్‌గౌడ్ తల్లి కోల కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం నరేష్‌గౌడ్ స్వగ్రామం ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి వెళ్లి నరేష్ గౌడ్ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మహానంది అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే సన్మానం

నగరంలోని రవీంద్రభారతిలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో మహానంది అవార్డు గ్రహీత ఎల్.రమేష్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏఎస్‌రావునగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.రమేశ్ మాట్లాడుతూ తనకు మహానంది అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్,జూన్ 19: రామంతాపూర్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలనికోరుతూ బుధవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.బాలకృష్ణానగర్, వెంకటసాయినగర్, శ్రీనగర్, కామాక్షిపురం, రాంశంకర్‌నగర్ అత్యవసరంగా కొత్తగా సివరేజీలైన్ పనులు ప్రారంభించాలన్నారు. స్పందించిన ఎండీ అధికారులను పంపిస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

జెండావిష్కరణలో సీఐటీయూ నేతలు

ఉప్పల్, జూన్ 19: ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయ ప్రాంతంలో డంపింగ్ యార్డు డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్మికుల పక్షాన పోరాటం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.వెంకన్న, నాయకులు వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మేడ్చల్, జూన్ 19 : సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో కేంబ్రిడ్జి ఇంగ్లిస్ ఎంపవర్ సీ1 లెవల్, సిస్కో సీ సర్టిఫికేషన్ అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతికి శ్రమించాల్సిన బాధ్యత యువ ఇంజినీర్లపై ఉందన్నారు. తమ ఆలోచనలను ఆచరణ రూపంలోకి తీసుకువచ్చి, సమాజానికి సహకారం అందించాలని ఆకాక్షించారు. యాపిల్, అమెజాన్, గుగూల్ కంపెనీల స్థాయిలో కంపెనీలను నెలకొల్పి, సమాజంలో ఉన్నతంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో బ్రేన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ స్ట్రాటెజిక్ అడ్వయిజర్ తేజారాజు, కళాశాల కార్యదర్శి మహేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవీలత, డీన్, హెచ్‌వోడీలు,అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

పచ్చదనానికి పెద్దపీట వేస్తాం..

కౌన్సిల్‌లో పలు అభివృద్ధి పనులకు సభ్యుల ఆమోదం

జవహర్‌నగర్, జూన్ 19: జవహర్‌నగర్‌ను ప్రగతి పనులతో మెరిపించి... పచ్చదనానికి పెద్దపీట వేస్తామని మేయర్‌శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తామని, అభివృద్ధిలో అలసత్వం లేదని అన్నారు. అనంతరం భూగర్భ డ్రైనేజీ, బోరు మోటార్లు, సీసీ రోడ్ ప్యాచ్ వర్క్స్‌గాను రూ. 20లక్షలకు బడ్జెట్ ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. తైబజార్ వేలం, నర్సరీ నిర్వహణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, మేనేజర్ ప్రభాకర్‌యాదవ్, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజర్ కౌశిక్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ ఏఈ ఎరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ శాంతి

బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ మోహన్ సింగ్

మాట్లాడుతున్న విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి తదితరులు

నేరేడ్‌మెట్, జూన్ 19: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ సింగ్ వ్యక్తిత్వం, రచనలు,చర్చలు అనే అంశంపై బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి హాజరై మాట్లాడుతూ ఆచార్యమోహన్ సింగ్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయనను అభివర్ణించారు. హిందీ, తెలుగు, సాహిత్యాలకు వారు చేసిన కృషిని గుర్తు చేశారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సాయన్న మాట్లాడుతూ పేద విద్యార్థులకు మార్గదర్శిగా ఆచార్య మోహన్‌సింగ్‌ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అర్జున్ రావు, రాజేందర్‌సింగ్, మహమూద్, మాణిక్యాంబ, వేణుగోపాల్‌రెడ్డి, బాలాజీ సింగ్, సదస్సు కన్వినర్ డాక్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ఉప్పల్, జూన్ 19: ఉప్పల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా కాలనీవాసులతో కలిసి పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు, వరద ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. వరదనీటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కె.సతీష్, బజార్ జగన్నాథ్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, జగన్, విజయేందర్, పాండు, కుమారస్వామి, సోమయ్య, విజయభాస్కర్, స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మల్కాజిగిరి, జూన్ 19: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెదిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం... మచ్చ బొల్లారం డౌటన్ బజార్‌కు చెందిన కృష్ణ సంజీవ్‌కుమార్(46), పొటోగ్రాఫర్‌గా పని చేస్తుంటాడు. ఇతనికి భార్య మాలతి ఉంది. కృష్ణ సంజీవ్‌కుమార్ చెడు అలవాట్లకు బానిసై రిహాబిలిటేషన్ సెంటర్ నుంచి సోమవారం ఇంటికి వచ్చాడు. మంగళవారం భవనంపై నుంచి కిందపడ్డాడు. రక్తపు మడుగులో ఉన్న ఆయనను కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి స్పందన

కాప్రా, జూన్ 19: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో సియాన్ క్యాన్సర్ క్లినిక్ వైద్యులతో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి స్పందన లభించింది. లయన్స్‌క్లబ్ ఆఫ్ కాప్రా, ఏ ఎస్‌రావునగర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ శిబిరాన్ని లయన్స్‌క్లబ్ ఛార్టర్ మెంబర్ బాల కృష్ణ ప్రారంభించారు.సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్ సుస్మిత బృందం 54 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు విజయకుమార్, వరప్రసాద్, డాక్టర్ దినేష్, శ్రీదేవి, రోజితోపాటు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రాఘవరెడ్డి, సీఎస్‌రావు, మనోహర రావు, సహదేవ్,నవీన్, దత్తు, పావని తదితలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

ఘట్‌కేసర్,జూన్19: ఇంజినీరింగ్ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే నైపుణ్యం పెంచుకునేందుకు కృషి చేయాలని గ్రాడియోస్ టెక్నాలజెస్ కంపెనీ కో ఫౌండర్ మధుసూదన్ అన్నారు. ఘనాపూర్‌లోని కేపీఆర్‌టీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం గ్రాడియోస్ టెక్నాలజెస్ కంపెనీ కళాశాల ఇంజినీరింగ్ విద్యార్థుల నైపుణ్యం, ఉపాధి కోసం బుధవారం ఒప్పందం చేసుకున్నారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దివ్యశ్రీ,ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,డీన్, ప్రొఫెసర్ సోహిని రాయ్,ఏఓ నాగరాజు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి కృషి

మేడ్చల్, జూన్ 19 : విద్యార్థుల ఉన్నతికి అత్వెల్లి నారెడ్డి సునందా నందారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు కృషి చేశారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్ అన్నారు. బుధవారం అత్వెల్లి పాఠశాలలో ఆయన ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో ఎంఈవో వసంతకుమారి, పలువురు హెచ్ ఎంలు, నాయకులు వాసుదేవరెడ్డి, ప్రేమ్ దాస్, బాల్ రెడ్డి, రాఘవరెడ్డి, తిరుమలేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం రామారావు దంపతులను సన్మానిస్తున్న నాయకులు

ప్రాథమిక స్థాయిలో సికిల్‌సెల్ అనీమియా నివారణ



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి

మేడ్చల్, జూన్ 19: సికిల్ సెల్ అనీమియాను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే నివారించవచ్చని రాష్ట్ర సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ సికిల్ అనీమియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని గిరిజన బాలుర వసతి గృహంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి వంశపారంపర్యంగా వచ్చే జీన్స్ ద్వారాసంక్రమిస్తుందన్నారు. ఇది శరీరంలోకి ప్రవేశించి నరాలను బలహీన పరుస్తుందన్నారు. ప్రాథమిక స్థాయిలో వ్యాధిని గుర్తిస్తే విజయవంతంగా నివారించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ప్రత్యేక అధికారి సైదా, డీటీడీవో వినోద్‌కుమార్, డాక్టర్ లావణ్య, సీహెచ్‌వో మహలక్ష్మి, సూపర్‌వైజర్ సుదర్శన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శిరీష, ఎస్టీ కమిషనర్ జిల్లా సభ్యుడు ధనరాజ్ నాయక్, డీఈవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

కాప్రా, జూన్ 19: చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఆ డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. డివిజన్‌పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన పలువురు మహిళలు కార్పొరేటర్‌ను ఆమె నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మహిళలు సత్తెమ్మ, రమారెడ్డి, నవనీతరెడ్డి, అరుణ, మున్నీ, సంధ్య తదితరులు కార్పొరేటర్‌ను కలిసినవారిలో ఉన్నారు.

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌ను కలిసిన పలు కాలనీల మహిళలు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి

మేడ్చల్, జూన్ 19: మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలు లేని వార్డులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాడ్‌వే కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలి

మేడ్చల్, జూన్ 19 : మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఉన్న బ్రాడ్‌వే కాలనీ నీటి సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్‌ను స్థానికులు కోరారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ నాగిరెడ్డిని కలిసి, వినతి పత్రం సమర్పించారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ వచ్చే పాలకవర్గ సమావేశంలో స్థానిక కౌన్సిలర్‌తో మాట్లాడి, బడ్జెట్ కేటాయిస్తామని తెలిపారు. బీజేపీ పట్టణ కార్యదర్శి జాకట ప్రేమ్‌దాస్, కాలనీవాసులు కమిషనర్‌ను కలిసి వారిలో ఉన్నారు.

కమిషనర్ కలిసిన బ్రాడ్‌వే కాలనీ వాసులు

నల్సార్ విశిష్ట ప్రాఫెసర్లుగా గోపాలకృష్ణ, సాయినాథ్ నియామకం

మేడ్చల్, జూన్ 19: నల్సార్ విశిష్ట ప్రొఫెసర్లుగా మాజీ గవర్నర్, దౌత్యవేత్త గోపాల కృష్ణ గాంధీ, ప్రముఖ పాత్రికేయుడు, మెగసెసే అవార్డు గ్రహీత సాయినాథ్‌ను నియమించారు. ప్రజా క్షేత్రంలో గొప్పగా సేవ చేస్తున్న మేధావుల సేవలను విశ్వవిద్యాలయానికి, పౌర సమాజానికి అందించాలన్న లక్ష్యంతో వారిని విశిష్ట ప్రొఫెసర్లుగా నియమించినట్టు వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు ఈ సందర్భంగా తెలిపారు. గోపాలకృష్ణ గాంధీ ఢిల్లీలోని అశోక విశ్వవిద్యాలయం లో చరిత్ర, రాజకీయాల విశిష్ట ప్రొఫెసర్‌గా సమాజానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. ప్రజా పాలనా రంగంలోనూ, దౌత్య రంగంలోనూ గవర్నర్ వంటి రాజ్యాంగ బాధ్యతల నిర్వహణలోనూ విశేష ప్రతిభ చూపారన్నారు. దక్షిణాఫ్రికా, లెసోతో, శ్రీలంకలో భారతదేశానికి హైకమిషనర్‌గా, నార్వే, ఐస్‌లాండ్‌లో భారత రాయబారిగా పని చేశారని తెలిపారు. 2004 నుంచి 2009 వరకు పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా పని చేశారని, 2016 లో మైసూద్ విశ్వవిద్యాలయం నుంచి సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు, 2016లో లాల్ బహుదూర్ శాస్త్